





కాలం వేగంగా మార్పులకు గురవుతోంది. గతంలో వివక్షకు గురైన మహిళలు నేడు అన్ని రంగాల్లో పురుషులతో దీటుగా రాణిస్తున్నారు. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కార్మిక, కర్షక రంగాలతో పాటు వివిధ సేవలు అందిస్తున్న మహిళలకు అభినందనలు

- ఫొటోలు: ఎం.ప్రసాద్, సాక్షి ఫొటోగ్రాఫర్

సేవలకు సలాం!

- వైద్య రంగంలో మహిళల రాణింపు
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఒంగోలు అర్బన్: మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారు. ముఖ్యంగా వైద్య విభాగంలో వారి సేవలకు జేజేలు పలకాల్సిందే. వివిధ విభాగాలకు చెందిన మహిళా డాక్టర్లు వేలాదిమంది రోగుల ప్రాణాలు కాపాడటంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు.



జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మను మెమొంటోతో సత్కరిస్తున్న కాలేజీ అధ్యాపకులు

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఒంగోలు: స్థానిక డీఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ ఇందిర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ మారెడ్డి అంజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేటి సమాజంలో మహిళలకు అవకాశాలు మెండుగా ఉన్నాయని విద్యా, ఉపాధి రంగాలతో పాటు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో కూడా రాణించాలని కోరారు. సమానత్వం, స్వయంశక్తి, సాధికారత అనే అంశాలను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని సూచించారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కళ్యాణి మాట్లాడుతూ లింగసమానత్వం కోసం సాంకేతిక ప్రతిజ్ఞ ఈ సంవత్సరం నినాదంగా పేర్కొంటూ విద్యార్థినులకు అర్థవంతమైన రీతిలో వివరించారు. ఇంటర్న్‌షిప్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. శ్రీనివాసరెడ్డి, ఐక్యుఏసీ కోఆర్డినేటర్ పి.కుసుమకుమారి పలువురు అధ్యాపకులు పాల్గొని ప్రసంగించారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మాతృమూర్తులకు, మాతృసమానులైన అత్తగార్లను, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కళ్యాణిని సత్కరించారు.

ప్రగతి సాధించినా తప్పని వివక్ష

ఒంగోలు టౌన్: నేటి ఆధునిక కాలంలో ఎంతో ప్రగతిని సాధించిన మహిళలు అంతేస్థాయిలో వివక్షకు, వేధింపులకు గురవుతుండటం విచారకరమని న్యాయ సేవా విభాగం కార్యదర్శి కె.శ్యాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక హౌసింగ్ బోర్డులోని మహిళాభ్యుదయ సమితి కార్యాలయంలో మంగళవారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మాట్లాడారు. మహిళా రక్షణకు అనేక చట్టాలు అందుబాటులో న్నాయని, వాటి గురించి సరైన అవగాహన కల్పించుకుంటే సత్వర న్యాయం పొందవచ్చని తెలిపారు. స్త్రీని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జూనియర్ సివిల్ జడ్జి చివుకుల భరత కమల్ అన్నారు. నిరాశ్రయులను ఆదుకోవడంలో మహిళాభ్యుదయ సమితి చేస్తున్న సేవలను విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ జి.అర్చన కొనియాడారు. సభకు సమితి రాష్ట్ర అధ్యక్షురాలు తేళ్ల అరుణ అధ్యక్షత వహించారు. వివిధ రంగాల్లో అత్యుత్తమ సేవలను అందిస్తున్న నాళం నరసమ్మ, సింహాద్రి జ్యోతిర్మయి, చొటపల్లి నీరజా చంద్రన్, వేదాల విజయలక్ష్మి, చేజర్ల శతనలను ఘనంగా సన్మానించారు. డాక్టర్ చాపల శాంతకుమారి, బొమ్మరిల్లు రాజ్యలక్ష్మి, డాక్టర్ నూనె అంకమరావు, మారేపల్లి సూర్య కుమారి, కత్తి కృపావరం, చివుకుల శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. చందు డ్యాన్స్ అకాడమీ చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

బీవీఎస్‌ఆర్‌లో ఘనంగా మహిళా దినోత్సవం

చీమకుర్తి: చీమకుర్తిలోని బీవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో మంగళవారం ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మను కాలేజీలోని మహిళా అధ్యపకులు మెమొంటోతో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముందుగానే జరుపుకోవడంతో సంతోషంగా ఉందన్నారు. మహిళలు స్వయంసమృద్ధితో మహిళా సాధికారత సాధించినప్పుడు మహిళా దినోత్సవానికి పరిపూర్ణత చేకూరతుందనిఅన్నారు. కార్యక్రమంలో కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో మహిళా సంబరాలు

మద్దిపాడు: మండల కేంద్రం మద్దిపాడు పీహెచ్‌సీలో డాక్టర్ మానస, ఆనందమోహన్‌ల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సంబరాలు ప్రారంభమయ్యాయి. మంగళవారం ఆశా డే ముగిసిన తరువాత ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, ఎంఎల్‌హెచ్‌పీలకు వ్యాస రచన, వక్తృత్వం, ముగ్గుల పోటీలు నిర్వహించారు. బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్, టగ్ ఆఫ్ వార్, పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆస్పత్రిలో బుధవారం జరిగే కార్యక్రమానికి ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, జెడ్పీటీసీ తేళ్ల భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ మోర బోయిన విజయలక్ష్మి సంజీవరావు హాజరు కానున్నారని వారు తెలిపారు. కార్యక్రమంలో వారి వెంట ఆస్పత్రి వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పేస్‌లో..

ఒంగోలు: స్థానిక పేస్ ఇంజినీరింగ్ కాలేజీలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. రమేష్ సంఘమిత్ర హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్, చీఫ్ గైనకాలజిస్ట్ డాక్టర్ దీప, కాలేజీ సెక్రెటరీ అంగడ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడారు. నృత్యాలు, ర్యాంప్ వాక్, మ్యూజిక్, స్పోర్ట్స్ మీట్‌లలో విజేతలుగా నిలిచిన వారికి షీల్డు అందించారు.

"

ఎందరికో కొత్త జీవితం:



డాక్టర్ స్ఫూర్తి సంగనబోయిన పేరుకు తగ్గట్టుగానే సేవలు అందిస్తున్నారు. స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్లాస్టిక్ సర్జన్‌గా పనిచేస్తూ ఎన్నో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. దెబ్బతిన్న ఎందరికో సాధారణ రూపాన్ని ఇస్తున్నారు.

- డాక్టర్ స్ఫూర్తి, ప్లాస్టిక్ సర్జన్

సేవాభావం ఆమె సొంతం



సాధారణ ప్రసవాలకు ప్రోత్సాహాన్ని ఇస్తున్నారు. ప్రతి నెలా మొదటి గురువారం శ్రీరామ్ ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలు అందిస్తూ పేదలకు సేవలందిస్తున్నారు. విడిరోజుల్లో ఉచిత స్కానింగ్, ఓపీ సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు.

- చాపల శాంతకుమారి, ప్రముఖ గైనాకాలజిస్ట్

రోగులకు అమ్మ



స్టాఫ్ నర్స్‌గా ప్రారంభమై 37 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం జీజీహెచ్‌లో నర్సింగ్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్నారు. వార్డులకు తిరుగుతూ రోగులతో కలిసిపోయి మాట్లాడుతూ మానసికంగా ధైర్యం చెబుతుంటారు.

- సంపూర్ణమ్మ

సాధారణ ప్రసవాలే



డాక్టర్ నల్లూరి అరుణారావు 43 సంవత్సరాల సుదీర్ఘ వైద్య ప్రస్థానం. ప్రసూతి, స్త్రీ వైద్య నిపుణులైన అరుణారావు తన వైద్య జీవితంలో సుమారు 25వేలకు పైగా సాధారణ ప్రసవాలు చేస్తే 10వేల వరకు అసాధారణ పరిస్థితుల్లో ఆపరేషన్ చేశారు.

- నల్లూరి అరుణరావు, ప్రముఖ గైనాకాలజిస్ట్





సన్మాన గ్రహీతలతో సమితి సభ్యులు, ప్రిన్సిపాల్‌ను సత్కరిస్తున్న వైస్ చాన్సలర్ మారెడ్డి అంజిరెడ్డి, డాక్టర్ దీపకు మెమెంటో అందిస్తున్న మద్దిశెట్టి శ్రీధర్

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి



చీమకుర్తిలో ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

చీమకుర్తి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం చీమకుర్తిలోని బూచేపల్లి ఇంజినీరింగ్ కాలేజీ, ఎంఎస్ఆర్ జూనియర్ కాలేజీలోని ఓటర్లను కలుసుకున్నారు. వైఎస్సార్ సీపీ తరఫున పట్టభద్రుల నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పీ.చంద్రశేఖరరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, పార్టీ నాయకులు గోపిరెడ్డి ఓబుల్‌రెడ్డి, పేరం శ్రీనివాసరావు, మంచా హరికృష్ణ, సూది శ్రీనివాసరావు, బడే అయ్యపరెడ్డి, గోపురపు చంద్ర, స్థానికులు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ బీ.జవహర్ ఆస్పత్రి ప్రాంగణంలో ప్రచారం నిర్వహించారు.

ఒంగోలు సబర్బన్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మేయర్ గంగాడ సుజాత నగరంలోని 18వ డివిజన్.. వెంటముక్కల పాలెం, చెరువుకొమ్ముపాలెం గ్రామాల్లో మంగళవారం ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఇళ్ళకు వెళ్ళి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి, తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

చీమకుర్తి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పట్టభద్రుల నియోజకవర్గానికి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పీ.చంద్రశేఖరరెడ్డిని గెలిపించాలని సంతనూతలపాడు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, ఎంపీపీ బీ.విజయ, జెడ్పీటీసీ సభ్యురాలు దుంపా రమణమ్మ ప్రచారం నిర్వహించారు. మంగళవారం మద్దులూరు గ్రామంలో స్థానిక సచివాలయ సిబ్బంది, ఇతర ఓటర్లను కలుసుకొని కరపత్రాలు పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ బుర్రి శైలజ, మైనం అమర్‌నాద్, కే.సుబ్బారావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



ఓట్లు అభ్యర్థిస్తున్న ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత



మద్దులూరులో ప్రచారం చేస్తున్న దుంపా చెంచిరెడ్డి, ఎంపీపీ, జెడ్పీటీసీ

ఎమ్మెల్సీ పోలింగ్ బూత్‌లు ఇవే..

చీమకుర్తి: ఈనెల 13న జరగనున్న ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎన్నికలు చీమకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూలులోని మూడు పోలింగ్ బూత్‌లలో జరుగుతాయని తహసీల్దార్ పీ.మధుసూదన్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూమ్ నంబర్ 1 (పట్టభద్రులు) పీఎస్-52, రూమ్‌నెంబరు-2లో (ఉపాధ్యాయులు) పీఎస్-29, రూమ్‌నెంబర్-4లో (పట్టభద్రులు) పీఎస్ -53 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

భక్తి శ్రద్ధలతో షబ్‌ఏ బరాత్ జాగారం

ఒంగోలు టౌన్: పవిత్ర షబ్ ఏ బరాత్‌ను పురస్కరించుకొని నగరంలోని ముస్లింలు మంగళవారం రాత్రి భక్తి శ్రద్ధలతో గడుపుకున్నారు. మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులతో మసీదులు కిటకిటలాడాయి. షబ్ ఏ బరాత్ రాత్రి ప్రాధన్యత, విశిష్టత గురించి మౌలానా ప్రసంగించారు. బుధవారం తెల్లవారుజాము వరకు ప్రత్యేక ప్రార్థనలు కొనసాగాయి.

నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఒంగోలు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఉదయం 10.30 గంటలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తమ్మినేని మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాంస్కృతిక ప్రదర్శనలకు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, సుంకర రమణి, ఎమ్మెల్సీ పోతుల సునీత, ఒడా చైర్‌పర్సన్ సింగరాజు మీనాకుమారి, మేయర్ గంగాడ సుజాత, మహిళా విభాగం జోనల్ ఇన్‌చార్జి బడుగు ఇందిర తదితరులు పాల్గొననున్నారు.

భక్తి శ్రద్ధలతో వీరాంజనేయ స్వామి తిరునాళ్ల



స్వామి వారికి ప్రత్యేక పూజ చేస్తున్న అర్చకులు



తిరునాళ్ల సందర్భంగా విద్యుత్ కాంతులతో ఆలయం

నాగులుప్పలపాడు: ఉప్పుగుండూరు గ్రామంలో స్వయంభువుగా వెలసిన వీరాంజనేయ స్వామి ఆలయ 37వ వార్షికోత్సవ తిరునాళ్ల మంగళవారం భక్తిశ్రద్ధలతో ఆలయ కమిటీ నిర్వహించారు. వేకువజాము నుంచే స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, ఆకు పూజలు, పొంగళ్లు నివేదించారు. అనంతరం రాత్రి జరిగిన పూజా కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విద్యుత్ అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తిరునాళ్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నాగులుప్పలపాడు ఎస్సై హరిబాబు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సీఎం జగన్ పాలనను దీవించాలి



మాచవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధాకర్ బాబు

నాగులుప్పలపాడు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులైన పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డిలను గెలిపించడం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనను దీవించాలని ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని నాగులుప్పలపాడు, ఓబన్నపాలెం, మాచవరం, రాపర్ల, చవటపాలెం, అమ్మనబ్రోలు, కనపర్తి, ఉప్పలపాడు, చదలవాడ, మద్దిరాలపాడు, చేకూరపాడు గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే సుధాకరబాబు ఆయా గ్రామాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకొని అన్నీ ఓట్లు పార్టీ బలపరచిన అభ్యర్థులకు పడేలా కృషి చేయాలని కోరారు. అన్ని గ్రామాల్లో ఇప్పటికే ఎన్నికల పరిశీలకులతో పాటు సమన్వయకర్తలను నియమించినట్లు చెప్పారు. ప్రతి ఓటు ఎంతో కీలకం అని, మన పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసేలా అవగాహన తేవాలని శ్రేణులను కోరారు. అనంతరం నాగులుప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో నలమలపు కృష్ణారెడ్డి, మారెళ్ల బంగారుబాబు, పోలవరపు శ్రీమన్నారాయణ, మారెడ్డి సుబ్బారెడ్డి, మారెళ్ల వెంకట శేషయ్య, పోలినేని కోటేశ్వర రావు, ఉప్పుగుండూరు శ్రీనివాస ప్రసాద్, శింగారావు, ఇనగంటి వెంకట రమణారెడ్డి, ఢాకా రమణారెడ్డి, కాట్రగడ్డ శ్రీను, కోయి హనుమయ్య, కోమట్ల త్రినాథ్ రెడ్డి, మారెడ్డి వీరారెడ్డి, యర్రా దశరథ, పొద పవన్, రాంబాబు, కుమ్మారి సుధాకర్, మోహను, కందుల దానియేలు తదితరులు ఉన్నారు.

ఘనంగా శ్రీలక్ష్మీ అమ్మవారి జయంతి



రాజలక్ష్మీ అమ్మవారి సేవలో ప్రధాన అర్చకులు కేశావాచార్యులు



అమ్మవారి అలంకరణ

ఒంగోలు రూరల్: రూరల్‌లోని కరవది సీతారామచంద్ర స్వామి ఆలయంలో వేంచేసిన శ్రీలక్ష్మి అమ్మవారికి జయంతి కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి మంగళవారం సీతారామచంద్రస్వామి ఆలయంలో వేంచేసిన అమ్మవారికి ఉదయం 8 గంటలకు పంచామృత అభిషేకం, 9 గంటలకు శ్రీలక్ష్మీ కుంకుమ సహస్త నామార్చన పూజలు జరిగాయి. అనంతరం శ్రీలక్ష్మి అమ్మవారి శ్రీ సూక్తం, పంచసూక్తాలు, సుదర్శన హోమం, మణ్యుసూక్త హోమం టీటీడీ వేదపండితులు ఎస్.రాజేష్‌కుమార్ నిర్వహించారు. దంపతులు సాయినీ ఉదయరాజ్ హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయంలో పౌర్ణమి మంగళవారం సందర్భంగా ప్రసన్నాంజనేయస్వామి పంచామృతం, అభిషేకం, ప్రత్యేక అలంకరణ, అప్పాలమాల ఆలయ ప్రధాన అర్చకులు నారాయణం కేశావాచార్యులు నిర్వహించారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలి

- విద్యార్థులకు సూచించిన కలెక్టర్ దినేష్ కుమార్

ఒంగోలు అర్బన్: పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో సిద్ధం కావాలని కలెక్టర్ దినేష్ కుమార్ సూచించారు. మంగళవారం పీవీఆర్ బాలుర పాఠశాల, ఏకేవీకే ఇంటర్మీడియెట్ కాలేజి విద్యార్థులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడి పరీక్షలు రాసేందుకు స్ఫూర్తిని నింపారు. పరీక్షలంటే భయపడకూడదని, ప్రశ్న పత్రంలో ప్రశ్నలు ఏ విధంగా అడిగినా సమాధానాలు రాసేలా క్షుణ్ణంగా అర్థం చేసుకుంటూ చదవాలని సూచించారు.

బట్టీ విధానం అన్నీ సమయాల్లో సరికాదని ముఖ్యంగా పబ్లిక్ పరీక్షలకు అవగాహనతో చదవాలని తెలిపారు. రిటన్ వర్క్ చేసే నిర్దిష్ట సమయంలో సమాధానాలు రాయడంతో పాటు జ్ఞాపకం కూడా ఉంటాయన్నారు. పీవీఆర్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతను కలెక్టర్ ప్రత్యేకంగా రుచి చూసి పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన రుచికరమైన భోజనం పిల్లలకు అందించాలని సూచించారు. నాడు-నేడు కింద నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను పరిశీలించారు. కలెక్టర్‌తో పాటు ఆర్డీవో విశ్వేశ్వరరావు, తహశీల్దారు మురళి ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు ఉన్నారు.

పన్ను వసూళ్లు వేగవంతం చేయండి

ఒంగోలు సబర్బన్: నగరంలో పన్నుల వసూళ్ల వేగం పెంచాలని ఒంగోలు నగర పాలక సంస్థ రెవెన్యూ అధికారులను, సచివాలయాల సిబ్బందిని ఒంగోలు నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు ఆదేశించారు. ఒంగోలు నగరంలోని గాంధీ నగర్, ఇందిరా నగర్ వార్డు సచివాలయాల్లో మంగళవారం కమిషనర్ సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పన్నులు విషయంలో మార్చి నెలాఖరుకల్లా అన్ని రకాల పన్ను బకాయిలు వసూలు చేయాలని ఆదేశించారు. కరెంటు బిల్లులు కట్టడం, లామినేషన్ సర్వీసెస్, ప్రాపర్టీ, వాటర్ ట్యాక్స్, బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు, కుల ధృవీకరణ సర్టిఫికెట్లు సకాలంలో అందించాలన్నారు. సర్వేలకు సంబంధించి ఆర్‌డీఎంఏ ప్రతి రోజూ టెలికాన్ఫరెన్స్‌లో పురోగతి గురించి ఆరా తీస్తున్నారని వెల్లడించారు. జగనన్న భూహక్కు, భూ రక్ష పథకంలో భాగంగా చేపడుతున్న సర్వేను వేగంగా చేపట్టాలని సర్వే సక్రమంగా పూర్తి కాకపోతే శాఖాపరమైన చర్యలకు కూడా ఉపేక్షించేది లేదన్నారు. సర్వే విషయంలో వలంటీర్లంతా సచివాలయ సిబ్బందికి సహకరించాలని కూడా సూచించారు. టౌన్ ప్లానింగ్ ఏసీపీ కె.వెంకటేశ్వర్లు, ఎంఈ కె. మాల్యాద్రి, శానిటరీ సూపర్‌వైజర్ ఎస్.పిచ్చయ్య, ఇంజినీరింగ్ అధికారులు డీఈ గణపతి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ బాబ్జి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మిరయాల శ్రీనివాసులు, సాయి చంద్‌తో పాటు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

చోరీ కేసులో ఇద్దరి అరెస్ట్

కొత్తపట్నం: చోరీ కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈతముక్కల గ్రామం సంజీవయ్య యనాది కాలనీలో తిరువీధుల సురేష్ ఇంటిలో రూ.10 వేలు నగదును చోరీ చేశారు. ఎస్సై కొక్కిలగడ్డ మధుసూదన్‌రావు కొత్తపట్నంలో అనుమానితులను గుర్తించి విచారించగా అసలు విషయాలు బయట పెట్టారు. నెల్లూరు జిల్లా, విడవనూరు మండలం రామతీర్థం గ్రామానికి చెందిన కూనంగారి మణి, నెల్లూరు జిల్లాకు చెందిన షేక్ ఫిరోజ్ కలిసి దొంగతనానికి పాల్పడ్డారు.

మెప్మా సభ్యులకు ప్రశంస పత్రాలు

చీమకుర్తి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మెప్మా గ్రూప్‌లోని సభ్యులకు మెప్మా పీడీ తేళ్ల రవికుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను మంగళవారం అందించారు. మెప్మాలో అందిస్తున్న సేవలను కొనియాడుతూ అభినందించారు. కార్యక్రమంలో కమిషనర్ ఫజులుల్లా, అభయ సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు మద్దాళి మాధవరావు, స్థానికులు పాల్గొన్నారు.